:: " శ్రీమద్భగవద్గీత " - కార్యక్రమ ముగింపులో ... ::

**(13.10.2020)**

**01.** పల్లవి : గుఱుతెరిగిన దొంగ కూగూగు వీడె ।
గుఱిలోనె దాగీని కూగూగు ॥ ॥ గుఱుతెరిగిన ॥

**02.** చరణం : నెలతల దోచీని నీళ్ళాడానే ।
కొలని దరిని దొంగ కూగూగు ।
బలువైన వుట్ల పాలారగించీని ।
కొలది మీఱిన దొంగ కూగూగు ॥ ॥ గుఱుతెరిగిన ॥

**03.** చరణం : చల్లలమ్మంగ చనుకట్టుదొడికీని ।
గొల్లెతలను దొంగ కూగూగు ।
యిల్లిల్లు తప్పక యిందరి పాలిండ్లు ।
కొల్లలాడిన దొంగ కూగూగు ॥ ॥ గుఱుతెరిగిన ॥

**04.** చరణం : తావుకొన్న దొంగ తగిలి పట్టుండిదె ।
గోవులలో దొంగ కూగూగు ।
శ్రీ వేంకటగిరి చెలువుండో యేమో ।
కోవిదుడగు దొంగ కూగూగు ॥ ॥ గుఱుతెరిగిన ॥